బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటాం

● మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మొగులయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హన్వాడ, అక్టోబర్ 22: బీఆర్ఎస్ ప్రతికార్యకర్తకు అండగా ఉంటుందని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని షేక్‌పల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మొగులయ్య భార్య నర్సమ్మ 20రోజుల కిందట అనారోగ్యంతో మృతిచెందగా.. మంగళవారం మాజీ మంత్రి బాధితుడి ఇంటికెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా పార్టీ అండగా ఉంటుందన్నారు. పార్టీ ఏ కార్యక్రమం చేయాలని ఆదేశించినా.. మండలంలో అమలు చేయాలని తెలిపారు. మాజీ మంత్రివెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, సింగిల్ విండో చైర్మన్ వెంకటయ్య, మాజీ సర్పంచులు చెన్నయ్య, శ్రీదేవి, రాఘవులు, వెంకన్న, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు హరిచందర్, నాయకులు శ్రీనివాసులు, మోహన్, లక్ష్మయ్య, జంబులయ్య, నాగన్న, బసిరెడ్డి పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలి

దేవరకద్ర, అక్టోబర్ 22: మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యులు నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని ఎంఈవో బలరాం సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని వెంకటసాయి, శ్రీవాణి, అనూష, సీవీ రామన్ తదితర ప్రైవేట్ పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఎస్ఏ-1 పరీక్షలను పరిశీలించారు.

జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలి

● ఎస్పీ యోగేశ్ గౌతమ్

నారాయణపేట, అక్టోబర్ 22: ఈనెల 16నుంచి 19వరకు హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్ 2024 పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జోగుళాంబ జోన్ 7 తరపున నారాయణపేట జిల్లా నుంచి యాంటీ సబ్జెక్ట్ చెక్ రూమ్ సెర్చ్‌లో కానిస్టేబుళ్లు చంద్రశేఖర్, ఆంజనేయులు ప్రతిభ చాటి సిల్వర్ మెడల్స్, ప్రశంసాపత్రం అందుకున్నారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేశ్‌గౌతమ్ మెడల్ అందుకున్న కానిస్టేబుళ్లను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ.. ఝార్ఖండ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని మరిన్ని పతకాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్, ఆర్ఐ నర్సింహ, బీడీ టీం ఇన్‌చార్జి బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పతకాలు సాధించిన కానిస్టేబుళ్లను అభినందిస్తున్న ఎస్పీ యోగేశ్‌గౌతమ్

ఐటీ టవర్‌ను సందర్శించిన కలెక్టర్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, అక్టోబర్ 22: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి సమీపంలోని దివిటిపల్లిలో నిర్వహిస్తున్న ఐటీ టవర్‌ను కలెక్టర్ విజయేందిరబోయి మంగళవారం సందర్శించారు. ఐటీ టవర్ భవనాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, ఆర్డీవో నవీన్, తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిరబోయి

మానిటరింగ్ అధికారి తనిఖీ

కృష్ణ, అక్టోబర్ 22: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రామచంద్రాచారి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత, సమ్మేటివ్ ఎగ్జామ్స్ గురించి హెచ్ఎంలతో సమావేశమై తగు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఈవోలు, సీఈర్పీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలీసు విధులపై అవగాహన ఉండాలి

● ఓపెన్ హౌస్‌లో ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, అక్టోబర్ 12: పోలీసుశాఖ నిర్వహణ సిబ్బంది విధులు, ఉపయోగించే ఆయుధాలు, వాహనాలు, ఇతర సాంకేతిక పరికరాల గురించి ప్రజలకు అవగాహన ఉండాలని ఎస్పీ జానకి పేర్కొన్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ పాఠశాల విద్యార్థులతో కలసి ప్రారంభించారు. అనంతరం ఓపెన్‌హౌస్‌లో భాగంలో పెట్టిన ఆయుధాలను ప్రదర్శనలో చూపించారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములు, ఏఆర్ ఏఎస్పీ సురేశ్‌కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఏఆర్ ఇన్ స్పెక్టర్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలను నిషేధించాలి

నారాయణపేట, అక్టోబర్ 22: జిల్లాలో మాదకద్రవ్యాల నిషేదాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆర్డీవో మధుమోహన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో మాదకద్రవ్యాల నిషేధంపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో గంజాయి సాగు జరుగకుండా వ్యవసాయ శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాలల్లో యాంటీడ్రగ్స్ కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. సీఐ శివ శంకర్ మాట్లాడుతూ.. జిల్లాలో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో మేఘాగాంధీ, ఏడీఏ జాన్‌సుధాకర్, డ్రగ్ ఇన్ స్పెక్టర్ విజయ్, డీఐఈవో సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థినికి ఆర్థికసాయం

జడ్చర్ల, అక్టోబర్ 22: మున్సిపాలిటీలోని ఇందిరానగర్‌కు చెందిన విద్యార్థిని దివ్య ఎంబీబీఎస్ చదువుకోవడానికి బీఆర్ఎస్ నాయకులు కరాటేశ్రీను మిత్రబృందం మంగళవారం రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. నిరుపేద దళిత అమ్మాయి కష్టపడి చదివి ఎంబీబీఎస్ వరంగల్‌లోని ప్రతిమ మెడికల్ కళాశాలలో సీటు సాధించడం అభినందనీయమన్నారు. దివ్య కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగలేక పోవడంతో విషయం తెలుసుకున్న శ్రీను మిత్రబృందం తమవంతు సాయంగా ఆర్థికసాయం అందజేసినట్లు పేర్కొన్నారు.

దివ్యాంగులకు హక్కులు కల్పించాలి

నారాయణపేట టౌన్, అక్టోబర్ 22: దివ్యాంగులపై ప్రభుత్వాలు చూపించాల్సింది దయ, జాలి కాదని వారికి హక్కులు కల్పించాలని ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి దశరథ్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) జిల్లా ప్రథమ మహాసభలు నిర్వహించారు. ముఖ్యవక్తగా హాజరైమాట్లాడారు. అంతకుముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించి సంఘం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షుడు కాశప్ప, జిల్లా గౌరవ అధ్యక్షుడు బాల్‌రాం, రైతు సంఘం జిల్లా కార్యదరి అంజిలయ్యగౌడ్, ఎన్‌పీఆర్‌డీ జిల్లా కార్యదర్శి రాధమ్మ, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

సీఎం మాటకు కట్టుబడి ఉండాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 22: సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మహేశ్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం పీయూలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న కాకతీయ యూనివర్సిటీలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదిగ నిరుద్యోగులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీయూ ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు గణేశ్‌మాదిగ, ఉపాధ్యక్షుడు శ్రీను, కార్యదర్శి మమత, సంపూర్ణ, జ్యోతి, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 22: జిల్లాలోని తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో కేటరింగ్ అసిస్టెంట్-1, చౌకీదార్(వాచ్‌మెన్)-2, కుక్-1, ఎలక్ట్రిషియన్/ప్లంబర్-1, సెక్రెటరియేట్ అసిస్టెంట్-1, హౌజ్‌కీపింగ్ పర్సన్-1, అసిస్టెంట్ కుక్, కిచెన్ హెల్పర్-4 నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టీజీటీడ బ్ల్యూఆర్ఈఐఎస్ ఆర్సీవో పీఎస్ కల్యాణి ప్రకటనలో తెలిపారు. ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో నియమించే ఈ పోస్టులకు మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన అర్హులైన అభ్యర్థుల నుంచి మాత్రమే దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు బాలానగర్ తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ నుంచి ఈనెల 23నుంచి దరఖాస్తులు పొందవచ్చన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 30వ తేదీ సాయంత్రం 4గంటల లోగా సమర్పించాలని ఇతర సమాచారం కోసం చరవాణి నెం.9989899005ను సంప్రదించాలని పేర్కొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు పురస్కారాలు

మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 22: మహబూబ్‌నగర్ రీజినల్ పరిధిలోని వివిధ డిపోల్లో పనిచేస్తున్న ఉత్తమ ఉద్యోగులకు మంగళవారం ఆర్ఎం శ్రీదేవి నగదు పురస్కారాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు జూలై నుంచి సెప్టెంబర్ వరకు సమిష్టి కృషితో డిపోలకు ఆదాయాన్ని సమకూర్చిన పదిమంది డ్రైవర్లు, ముగ్గురు టీం డ్రైవర్లు, ఏడుగురు కండక్టర్లు, ఎలక్ట్రిషియన్, మెకానిక్, హైపర్‌బస్ డ్రైవర్, ఐదుగురు శ్రామికులు ప్రగతిపథం పురస్కారానికి ఎంపికైనట్లు తెలిపారు. ఉత్తమ బస్టాండ్‌గా వనపర్తి ఎంపికైనట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ లక్ష్మీధర్మ, శ్యామల, డిపో మేనేజర్ సుజాత పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ పాలక వర్గం ఖరారు

నవాబ్‌పేట, అక్టోబర్ 22: నవాబ్‌పేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ మంగళవారం వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల కమిషనర్ రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీ చేసినట్లు మార్కెట్ కార్యదర్శి రమేశ్‌కుమార్ తెలిపారు. చైర్మన్‌గా పోమాల హరలింగం, వైస్ చైర్మన్‌గా విస్లావత్ తులసీరాం నాయక్, డైరెక్టర్లుగా నరేశ్, పద్మమ్మ, నర్సింహులు, వెంకటేశ్, శంకర్‌నాయక్, ప్రభాకర్, లాలయ్య, పురుషోత్తంరెడ్డి, జమీరోద్దిన్, శివకుమార్, చంద్రకాంత్, రాఘవేందర్ తోపాటు సింగిల్‌విండో చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, వ్యవసాయ శాఖ ఏడీఏ, ప్రత్యేకాధికారి డైరెక్టర్లుగా ఉంటారని తెలిపారు.

రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

కృష్ణ, అక్టోబర్ 22: ఆగి ఉన్న లారీని బైక్‌పై వెళ్తున్న వ్యక్తి ఢీకొని అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మండలంలోని గుడెబల్లూర్ ఆర్డర్ చెక్‌పోస్టు వద్ద మంగళవారం చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. మాగనూర్ మండలం కొత్తపల్లికి చెందిన మంగ శేఖర్(36) కర్ణాటకలోని శక్తినగర్‌లో నివాసముంటున్నాడు. స్వగ్రామానికి వచ్చి తిరిగి వెళ్తుండగా.. బార్డర్ చెక్‌పోస్టు వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొని అక్కడిక్కడే మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని మక్తల్ దవాఖానకు తరలించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Jadcherla కి చెందిన Smt. Valke Bharathi W/o Shaga Mahesh, aged 30 years, Occ: House hold R/o H.No.6-34, Vivekananda street, Jadcherla, Mahabubnagar **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (7) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్తి వివరాలు: All that the part and parcel of part of plot no.2 an extent of 216.66 sq.yards (181.12 sq.mts) block no.1 in Sy.No.249/A, 253/A, 254/AA, situated within the limits of Kourampet Village, Jadcherla Mandal, Mahabubnagar Dist.
హద్దులు : East : Remaining part of plot no.2, **West:** 60 ft. Kourampet road, **North:** Plot No.1, **South:** Plot No.3
K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Jainallipur Village కి చెందిన K. Laxmi W/o K.Shankar, aged 44 years, Occ: House hold R/o H.No.4-59, KK Thanda, Jainallipur Village, Mahabubnagar Mandl & Dist. **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (7) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్తి వివరాలు: All that the part and parcel of House plot no.13 an extent of 166.66 Sq.yards in Sy.No. 426, situated within the limits of Boyapally, Mahabubnagar.
హద్దులు : East : Plot No.4, **West:** 30 ft. road, **North:** Plot No.14, **South:** Plot No.12
K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Bibinagar Village కి చెందిన Pathlavath Vijay S/o Pathlavath Govindu, aged 35 years, Occ: Business, R/o H.No.1-10, Bibinagar Village, Rajapur Mandal, Mahabubnagar Dist. **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (7) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్తి వివరాలు: All that the part and parcel of non agriculture land an extent of Ac.0-03gts (363 Sq.yards) 28/A2/1, Ac.0-0450 gts (544.50 Sq.yards), 27 Voo-A/2 extent Ac.0-14gts., (1694 Sq.yards) total 2601.50 Sq.yards situated within the limits of Bibingar Village, Rajapur Mandal, Mahabubnagar Dist.
హద్దులు : East : Land of Balraju, **West:** Land of Anjamma, **North:** Road, **South:** Land of Shanthi
K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన Smt. Manemma W/o Sri Ramulu, aged 45 years, Occ: Govt. Employee, R/o Plot No.48, Kranthinagar Colony, Christianpally, Mahabubnagar **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (7) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్తి వివరాలు: All that the part and parcel of House plot No.17 an extent of 217.77 Sq.Yards in Sy.No. 532, 532/A/A, ward No.14 block No.3 situated within the limits of Christianpally, Mahabubnagar Dist.
హద్దులు : East : Plot No.27 and 28, **West:** 25 ft. road, **North:** Land of others, **South:** Plot No.16.
K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన Mohd. Abdul Vikhar S/o M.A. Gafar, aged 46 years, Occ: Business R/o H.No.1-10-87/13/a, Shashab Gutta, Mahabubnagar **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (7) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్తి వివరాలు: All that the part and parcel of House plot No.69 an extent of 200 Sq.yards in Sy.No.35, situated within the limits of Allipur Village, Mahabubnagar Mandal & Dist.
హద్దులు : East : 30 ft. road, **West:** Plot No.70, **North:** 30 ft. road, **South:** Plot No.94.
K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Edganpally Village కి చెందిన Jatavath Susheela W/o Jatavath Govindu, aged 37 years, Occ: House wife, R/o H.No. 6-58/3, Sevya Naik thanda, H/o Edganpally Village, Rajapur Mandal, Mahabubnagar Dist. **Applicant / Borrower,** Jatavath Govindu S/o Jatavath Heerya, aged 46 years, Occ: agriculture, R/o H.No.6-58/3, Sevya Naik thanda, H/o Edganpally Village, Rajapur Mandal, Mahabubnagar Dist. **Co-applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (7) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్తి వివరాలు: All that the part and parcel of house plot No.13 part total extent 102.16 Sq.yards, in Sy.No.426 & 427, situated within the limits Rangareddyguda Village of Rajapur Mandal, Mahabubnagar Dist.
హద్దులు : East : 25 ft. Road, **West:** Land of others, **North:** Land of others, **South:** Plot No.13 part.
K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

దళారులను ఆశ్రయించొద్దు

● దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

మద్దిగట్ల చెరువులో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే జీఎమ్మార్

భూత్పూర్, అక్టోబర్ 22: రైతులు దళారులను ఆశ్రయించొద్దని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని మద్దిగట్లలోని మద్దిఖాన్ చెరువు, పాత మొఖ్గరలోని చెరువులో 4లక్షల చేప పిల్లలను వదిలారు. అదేవిధంగా స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో 21మంది కల్యాణలక్ష్మి, 18మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, ఎంపీడీవో ప్రభాకరచారి, నాయబ్ తాసీల్దార్ గీత, ఏవో మురళీధర్, మాజీ ఎంపీపీ శేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సీఈవో రత్నయ్య, నాయకులు నర్సింహారెడ్డి, గోవర్ధన్ గౌడ్, నవీన్, విజయ్, లక్ష్మీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజీ మార్గంతో కేసుల పరిష్కారం

నారాయణపేట, అక్టోబర్ 22: లోక్‌అదాలత్‌లో రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. మంగళవారం పట్టణంలోని జిల్లా కోర్టులో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 28న జరిగిన జాతీయ లోక్‌అదాలత్‌లో 6002 కేసులు డిస్పోజల్ చేసి నారాయణపేట జిల్లా 14వ ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 14న జరిగే లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి వింధ్యానాయక్, ఎస్పీ యోగేశ్‌గౌతమ్, ప్రిన్సిపల్ జూనియర్‌జడ్జి మహ్మద్ ఉమర్, అడిషనల్ జూనియర్ జడ్జి జకియాసుల్తానా తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపిక

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వడ్వాట్ విద్యార్థులు

మాగనూరు, అక్టోబర్ 22: రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు మండలంలోని వడ్వాట్ జెడ్పీ హెచ్‌ఎస్ విద్యార్థులు ఎంపికైనట్లు పీఈటీ రేణుక మంగళవారం తెలిపారు. సైక్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మల్లారెడ్డి, విజయకాంతరావు ఆదేశాల మేరకు జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటీ గోపాలం ఆధ్వర్యంలో ఈనెల 20న మక్తల్ మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పది కిలోమీటర్ల రోడ్డు స్పీడ్ సైక్లింగ్‌లో వడ్వాట్ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు తిమ్మప్ప, వంశీ, అరవింద్, నవీన్, వరుణ్ పాల్గొని విజయం సాధించారు. ఎంపికైన విద్యార్థులు నవంబర్ 4 నుంచి 6వ తేదీవరకు జనగాం జిల్లా కేంద్రంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పీఈటీ జీహెచ్ఎం అభినందించారు.

అసౌకర్యం కలగకుండా చూడాలి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, అక్టోబర్ 22: విద్యుత్‌శాఖ ఏఈలు రైతులు, వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా మహబూబ్‌నగర్, హన్వాడ మండలాల విద్యుత్ శాఖ ఏఈలుగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన నర్సిరెడ్డి, దేవేందర్ మంగళవారం ఎమ్మెల్యేను క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, ఆరీఫ్, జకీ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే యెన్నంతో ఏఈలు, నాయకులు

నల్లబ్యాడ్జీలతో తపస్ నాయకుల నిరసన

నారాయణపేట రూరల్, అక్టోబర్ 22: పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ